Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 25 ] AMARAVATI, TUESDAY, 23rd NOVEMBER, 2021.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 23rd November, 2021.

## L. A. Bill No. 25 of 2021

**A BILL TO PROVIDE FOR THE RESERVATION OF POSTS IN APPOINTMENTS BY DIRECT RECRUITMENT OF PERSONS BELONGING TO THE SCHEDULED CASTES, THE SCHEDULED TRIBES, THE SOCIALLY AND EDUCATIONALLY BACKWARD CLASSES, ECONOMICALLY WEAKER SECTIONS, WOMEN, PERSONS WITH DISABILITY, MERITORIOUS SPORT PERSONS, ETC TO TEACHERS' CADRE IN STATE EDUCATIONAL INSTITUTIONS, MAINTAINED OR AIDED BY THE STATE GOVERNMENT, AND FOR MATTERS CONNECTED THEREWITH OR INCIDENTAL THERETO.**

Be it enacted by Legislature of the State of Andhra Pradesh in the Seventy Second Year of the Republic of India as follows:-

Short title extent commencement and application

1. (1) This Act may be called the Andhra Pradesh State Educational Institutions (Reservation in Teachers' Cadre) Act, 2021

(2) It extends to the whole of the State of Andhra Pradesh

(3) It shall be deemed to have come into force on such date as the Government may, by notification in the Andhra Pradesh Gazette, appoint.

Definitions

2. In this Act, unless the context otherwise requires,-

(1) " Government means" the State Government of Andhra Pradesh;

(2) "branch of study" means a branch of study leading to three principal levels of qualifications at bachelors (undergraduate), masters (post graduate) and doctoral levels;

(3) "State Educational Institution" means-

(i) a University established under State Act except Private Universities;

(ii) an institution maintained by or receiving aid from the State Government, whether directly or indirectly, and affiliated to an institution referred to in sub-clause (i)

(4) "direct recruitment" means the process of appointing teachers by inviting applications against public advertisement from persons eligible to teach in a State Educational Institution in the State;

(5) "faculty" means the faculty of a State Educational Institution;

(6) "sanctioned strength" means the number of posts in a teachers' cadre sanctioned by the competent authority with the approval of the Government;

(7) "Scheduled Castes" means the Scheduled Castes notified under article 341 of the Constitution of India;

(8) "Scheduled Tribes" means the Scheduled Tribes notified under article 342 of the Constitution of India;

(9) "socially and educationally backward classes" means such backward classes as are so deemed under article 342A of the Constitution of India;

(10) economically weaker sections" means such weaker sections as are referred to in *Explanation* to clause (6) of article 15 of the Constitution;

(11) "Person with disability" defined under The Rights Of Persons With Disabilities Act, 2016, Act No. 49 of 2016 as a person with long term physical, mental, intellectual or sensory

impairment which, in interaction with barriers, hinders his full and effective participation in society equally with others;

(12) "teachers' cadre" means a class of all the teachers of a State Educational Institution maintained or aided by the State Government regardless of the branch of study or faculty, who are remunerated at the same grade of pay, excluding any allowance or bonus.

Reservation of posts in recruitment by State Educational Institutions

3. (i) Notwithstanding anything in any other law for the time being in force, there shall be reservation of posts in direct recruitment out of the sanctioned strength in teachers' cadre in a State Educational Institution maintained or aided by the State Government; to the extent and in the manner as may be specified by the State Government by notification in the Official Gazette.

(ii) For the purpose of reservation of posts, sanctioned strength for a State Educational Institution or a class of State Educational Institutions under the control of an authority or management, that is competent for recruitment in those State Educational Institution(s), shall be regarded as a single unit.

Explanation:- In this subsection 3(2), single unit means

a. University OR

In case of Rajiv Gandhi University of Knowledge Technologies (RGUKT), Andhra Pradesh established under Act No. 18 of 2008, it will apply for each category of post sanctioned for classes after 10+2 Or

b. all Government Degree Colleges in a zone under the Commissionerate of Collegiate Education OR

c. the class of Government funded State Educational Institutions under the concerned Head of the Department whether Commissionerate/Directorate in each unit of appointment OR

d. any State Educational Institution(s) under a management and aided by the Government.

(iii) The department/subject within a unit shall be arranged in alphabetical order for each cadre for the purpose of identifying a roster point for reservation as notified by the Government from time to time.

Power to issue directions

4. The Government may, by notification, make rules to carry out all or any of the purposes of this Act.

Power to remove difficulties

5. (1) If any difficulty arises in giving effect to the provisions of this Act, the Government may, by order published in the Andhra Pradesh Gazette, make provisions not inconsistent with the provisions of this Act, as appear to it to be necessary or expedient for removing the difficulty:

Provided that no such order shall be made under this section after the expiry of three years from the date of commencement of this Act.

(2)Every order made under this section shall, as soon as may be after it is made, be laid before the State Legislature.

Power to make rules

6. Every notification made under this Act shall, immediately after it is made, be laid before the Legislature of the State, if it is in session and if it is not in, in the session immediately following for a total period of fourteen days which may be comprised in one session or in two successive sessions and if, before the expiration of the session in which it is so laid or the session immediately following the Legislature of the State agrees in making any modification in the notification or in the annulment of the notification, the notification shall, with effect from the date on which the modification or annulment in the Andhra Pradesh Gazette is notified, have effect only in such modified form or shall stand annulled, as the case may be, so however, that any such modification or annulment shall be without prejudice to the validity of anything previously done under that rule.

## STATEMENT OF OBJECTS AND REASONS

Sub-clause (c) of clause 6 and sub-clause (a) of clause 8 of the University Grants Commission Guidelines, 2006 provide that the cadre or unit for determining reservation roster points in teaching posts in Central Universities should be the University or College and not the Department or subject. However, the said clauses were quashed by the High Court of Allahabad vide W.P. 43260 of 2016 dated the 7th April, 2017 and the said judgment was upheld by the Supreme Court. The Supreme Court took a stand that cadres cannot be combined for the purpose of reservation. Further, the Hon'ble High Court of Andhra Pradesh in WP NO. 23770 of 2017 and other batch cases has struck down Point. No (2) of G.O.Ms.No.995 Education Department dated 16.12.1982 which directed that the reservation in the Teaching Posts should be made by grouping the faculties in three groups as mentioned in the said GO.

As a result, all consequential proceeding to the recruitment notifications issued by 14 State Universities during the year 2017-18 in pursuance of G.O. Ms. Nos 28 to 42 dated 30.06.2017, were set aside and the process of recruitment in the State had come to complete standstill, thus adversely impacting the teaching process and academic standards.

In view of the urgency to fill up the existing vacant posts in the State Universities and to protect the interests of the Scheduled Castes, the Scheduled Tribes and the socially and educationally backward classes, it has become necessary to enact a legislation in the matter on the similar lines of the Central Educational Institutions (Reservation in Teachers' Cadre) Act, 2019 (Central Act No. 10 of 2019).

The objective of the Bill is to treat University, Commissionerate of Collegiate Education, and any other Head of Department (HoD) administrating the colleges imparting higher education as single unit for the purpose of reservation of posts in direct recruitment in Teachers' Cadre and the reservation will be applicable to all categories of posts for which direct recruitment is made i.e. Assistant Professor, Associate Professor and Professors.

This Bill seeks to give effect to the above objectives.

**Dr. AUDIMULAPU SURESH,**
MINISTER FOR EDUCATION.

## MEMORANDUM UNER DELEGATED LEGISLATION

Clauses 1(2), 3 and 6 of The Andhra Pradesh State Educational Institutions (Reservation in Teachers' Cadre) Bill, 2021 authorizes the Government to issue notifications and to make rules in respect of matters specified therein and generally to carry out the purposes of this Act. The notification so issued which are intended to cover matters mostly of procedural in nature are to be laid on the Table of Legislature of the State and will be subject to any modification made by the Legislature.

The above provisions of the Bill regarding Delegated Legislation are thus of a normal type and are mainly intended to cover matters of procedure.

**Dr. AUDIMULAPU SURESH,**
MINISTER FOR EDUCATION.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

The Andhra Pradesh State Educational Institutions (Reservation in Teachers' Cadre) Bill, 2021 after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**Dr. AUDIMULAPU SURESH,**
MINISTER FOR EDUCATION.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో
2021, నవంబరు నెల, 23వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2021లోని 25వ శాసనసభ బిల్లు

**రాష్ట్ర ప్రభుత్వంచే నిర్వహించబడు లేదా సహాయం పొందు రాష్ట్ర విద్యా సంస్థలలో అనుసూచిత కులములు, అనుసూచిత జనజాతులు, సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా బలహీన వర్గాలు, మహిళలు, దివ్యాంగులు, ప్రతిభావంతులైన క్రీడాకారులు మొదలైన వారికి చెందిన వ్యక్తులకు ప్రత్యక్షంగా భర్తీచేయు నియామకాలలో పోస్టుల రిజర్వేషన్ మరియు వాటికి సంబంధించిన విషయములు లేదా వాటి అనుషంగికాలను నిబంధించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్భై రెండవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము, విస్తరణ, ప్రారంభము మరియు వర్తింపు.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా సంస్థల (అధ్యాపకుల శ్రేణిలో రిజర్వేషన్) చట్టము, 2021 అని పేర్కొనవచ్చును.

(2) ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికి విస్తరించును.

(3) ఇది, ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

నిర్వచనములు.

2. ఈ చట్టములో, సందర్భము ఇతర విధంగా కోరిననే తప్ప,-

(1) "ప్రభుత్వము" అనగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము అని అర్థము;

(2) "అధ్యయన శాఖ" అనగా బ్యాచిలర్స్ (అండర్ గ్రాడ్యుయేట్), మాస్టర్స్ (పోస్ట్ గ్రాడ్యుయేట్) మరియు డాక్టోరల్ స్థాయిలలో మూడు ముఖ్య స్థాయిల అర్హతలకు మార్గం చూపుతున్న అధ్యయనశాఖ అని అర్థము;

(3) "రాష్ట్ర విద్యాసంస్థలు" అనగా-

(i) ప్రైవేటు విశ్వవిద్యాలయములు మినహా రాష్ట్ర చట్టము క్రింద స్థాపించబడిన ఒక విశ్వవిద్యాలయము;

(ii) రాష్ట్ర ప్రభుత్వము ద్వారా నిర్వహించబడుతూ ప్రత్యక్షముగాగాని లేదా పరోక్షముగా గాని సహాయం పొందుతున్న ఒక సంస్థ మరియు ఉప-ఖండము (ఐ)లో పేర్కొని అనుబంధించబడిన ఒక సంస్థ.

(4) "ప్రత్యక్ష నియామకము" అనగా రాష్ట్రంలోని రాష్ట్ర విద్యా సంస్థలో బోధించడానికి అర్హులైన వ్యక్తుల నుండి బహిరంగ ప్రకటనగా కాకుండా, దరఖాస్తులను ఆహ్వానించడం ద్వారా అధ్యాపకులను నియమించే ప్రక్రియ అని అర్థం;

(5) "ఫ్యాకల్టీ" అనగా రాష్ట్ర విద్యా సంస్థలోని ఫ్యాకల్టీ అని అర్థము;

(6) "మంజూరు చేసిన సిబ్బంది సంఖ్య" అనగా, ప్రభుత్వ ఆమోదంతో సమర్ధ ప్రాధికార సంస్థ అధ్యాపకుల కేడర్‌లో మంజూరుచేసిన పోస్టుల సంఖ్య అని అర్థము;

(7) "అనుసూచిత కులములు" అనగా, భారత రాజ్యాంగంలోని 341వ అనుచ్ఛేదము క్రింద అధిసూచించబడిన అనుసూచిత కులములు అని అర్థము;

(8) "అనుసూచిత జనజాతులు" అనగా, భారత రాజ్యాంగంలోని 342వ అనుచ్ఛేదము క్రింద అధిసూచించబడిన అనుసూచిత జనజాతులు అని అర్థము;

(9) "సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన తరగతులు" అనగా భారత రాజ్యాంగంలోని 342ఏ అనుచ్ఛేదము క్రింద భావించబడిన వెనుకబడిన తరగతుల వారు అని అర్థము;

(10) "ఆర్థికముగా బలహీనవర్గాలు" అనగా రాజ్యాంగంలోని 15వ అనుచ్ఛేదపు ఖండము (6)కి గల విశదీకరణలో పేర్కొనబడినట్టి బలహీనవర్గాలు అని అర్థము;

(11) "దివ్యాంగ వ్యక్తి" అను పదబంధమును, ఎవరేని వ్యక్తి అవరోధములకు ప్రతిస్పందించినపుడు, సమాజంలో ఇతరులతో సమానముగా అతను పూర్తిగాను మరియు ప్రభావవంతముగాను భాగస్వామ్యమును కలిగియుండుటను ఆటంకపరచునట్టి దీర్ఘకాలికముగా భౌతిక, మానసిక, మేధోపరమైన లేక జ్ఞానేంద్రియ వైకల్యంతో ఉన్న వ్యక్తి అని దివ్యాంగ వ్యక్తుల హక్కుల చట్టము, 2016 (2016లోని 49వ చట్టము) క్రింద నిర్వచించడమైనది;

(12) "అధ్యాపకుల శ్రేణి" అనగా, ఏదేని భత్యము లేదా బోనసును మినహాయించి ఒకే శ్రేణి జీతంలో పారితోషికం పొందుతూ అధ్యయన శాఖ లేదా ఫ్యాకల్టీతో సంబంధం లేకుండా, రాష్ట్ర ప్రభుత్వముచే నిర్వహించబడుతూ లేదా సహాయం పొందుతూ ఒక రాష్ట్ర విద్యా సంస్థలో, ఒకే హోదా ఉన్న అందరు అధ్యాపకులు అని అర్థం.

రాష్ట్ర విద్యా సంస్థల ద్వారా పోస్టుల భర్తీలో రిజర్వేషన్.

3. (i) తత్సమయమున ఏదేని ఇతర శాసనములో ఏమి అమలులో ఉన్నప్పటికినీ, రాష్ట్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా నిర్దిష్టపరచిన విధంగా, ఆ మేరకు మరియు ఆ రీతిలో రాష్ట్ర ప్రభుత్వముచే నిర్వహించబడు లేదా సహాయం పొందు రాష్ట్ర విద్యా సంస్థలో అధ్యాపకుల శ్రేణిలో మంజూరు చేసిన సిబ్బంది ప్రకారము ప్రత్యక్ష నియామకములోని పోస్టులకు రిజర్వేషన్ ఉండవలెను.

(ii) పోస్టుల రిజర్వేషన్ నిమిత్తము, ఒక రాష్ట్ర విద్యా సంస్థ లేదా ఒక ప్రాధికార సంస్థ లేదా యాజమాన్యం నియంత్రణ క్రింద ఉన్న ఒకే తరగతి రాష్ట్ర విద్యా సంస్థల కొరకు మంజూరు చేసిన సిబ్బంది సంఖ్య, సదరు రాష్ట్ర విద్యా సంస్థ(లు) రిక్రూట్‌మెంట్ కొరకు ప్రాధికారమీయబడిన దానిని సింగిల్ యూనిట్‌గా పరిగణించవలెను.

విశదీకరణ: ఈ ఉప-పరిచ్ఛేదము 3(2)లో సింగిల్ యూనిట్ అనగా

(ఎ) విశ్వవిద్యాలయము; లేదా

2008లోని 18వ చట్టము క్రింద స్థాపించబడిన రాజీవ్‌గాంధీ సాంకేతికతల విశ్వవిద్యాలయము (ఆర్‌జియుకెటి) ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించి 10+2 తరువాత తరగతుల కోసం మంజూరు చేసిన ప్రతి కేటగిరీ పోస్టుకు ఇది వర్తించును; లేదా

(బి) ఒక జోన్‌లో కళాశాల విద్యా కమీషనరేట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు; లేదా

(సి) కమీషనరేట్‌కాని/డైరెక్టరేట్‌కాని ప్రతి యూనిట్ నియామకములో సంబంధిత శాఖాధిపతి క్రింద ప్రభుత్వము నుండి నిధులు పొందుతున్న రాష్ట్ర విద్యాసంస్థల తరగతి; లేదా

(డి) ఒక యాజమాన్యము మరియు ప్రభుత్వము ద్వారా సహాయం పొందుతున్న ఏవేని రాష్ట్ర విద్యాసంస్థ(లు)

(iii) ఆయా సమయములందు ప్రభుత్వముచే అధిసూచించబడిన విధంగా రిజర్వేషన్ కొరకు ఒక రోస్టర్ పాయింట్‌ను గుర్తించే ప్రయోజనము నిమిత్తము ప్రతి శ్రేణి కొరకు ఒక యూనిట్ పరిధిలో శాఖ/విషయాంశమును అక్షర క్రమములో ఏర్పాటు చేయబడవలెను.

ఆదేశములు జారీచేయుటకు అధికారము.

4. ఈ చట్టము యొక్క అన్ని లేదా ఏవేని ప్రయోజనములను నెరవేర్చు నిమిత్తము, అధిసూచన ద్వారా ప్రభుత్వము నియమములు చేయును.

చిక్కులను తొలగించుటకు అధికారము.

5. (1) ఈ చట్టములోని నిబంధనలను అమలుచేయుటలో ఏవైనా చిక్కులు ఉత్పన్నమయినపుడు ఆ చిక్కును తొలగించుట ఆవశ్యకము లేదా ఉపయుక్తమని భావించి ప్రభుత్వము, ఈ చట్టములోని నిబంధనలకు అసంగతముకాని నిబంధనలను చేసి ఉత్తరువు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాజపత్రములో ప్రచురించును.

అయితే, ఈ చట్టము అమలులోకి వచ్చిన తేదీ నుండి మూడు సంవత్సరములు ముగిసిన తరువాత ఈ పరిచ్ఛేదము క్రింద అట్టి ఉత్తరువు చేయరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేసిన ప్రతి ఉత్తరువు అది చేసిన తరువాత వెనువెంటనే రాష్ట్ర శాసనమండలి సమక్షమున ఉంచవలెను.

నియమములు చేయుటకు అధికారము.

6. ఈ చట్టము క్రింద చేసిన ప్రతి అధిసూచనను దానిని చేసిన వెంటనే అప్పుడు రాష్ట్ర శాసనమండలి సమావేశమునందున్నచో ఆ సమావేశములోను, అది సమావేశములో లేనిచో వెనువెంటనే వచ్చు సమావేశములోను, దాని సమక్షమున మొత్తము పదునాలుగు దినముల కాలావధిపాటు ఉంచవలెను. ఆ కాలావధి ఒకే సమావేశములో గాని వరుసగావచ్చు రెండు సమావేశములలోగాని చేరియుండవచ్చును. అట్లు దానిని ఉంచిన సమావేశమునగాని దాని తరువాతి సమావేశము ముగియు లోపల శాసనమండలి ఆ అధిసూచనలో ఏదేని మార్పుచేయుటకు లేక ఆ అధిసూచనను రద్దు చేయుటకు అంగీకరించినచో, ఆ మార్పు లేక రద్దు ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచించబడిన తేదీ నుండి, ఆ అధిసూచన అట్లు మార్పు చేయబడిన రూపములో మాత్రమే అమలు కలిగియుండును లేక సందర్భానుసారముగా రద్దగును. అయినప్పటికినీ, ఏదేని అట్టి మార్పుగాని లేక రద్దుగాని ఆ అధిసూచన క్రింద అంతకు పూర్వము చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

## ఉద్దేశాలు – కారణాలు

కేంద్రీయ విశ్వవిద్యాలయములలో బోధనా పదవులలో రిజర్వేషన్ రోస్టర్ పాయింట్ల కేడర్ లేదా యూనిట్‌ను నిర్ధారించుటకు శాఖ లేదా విషయాంశము కాకుండా విశ్వవిద్యాలయము లేదా కళాశాలగా ఉండవలెనని విశ్వవిద్యాలయ గ్రాంటుల కమీషన్ మార్గదర్శకాలు, 2006 ఖండము 6లోని ఉప-ఖండము (సి) మరియు ఖండము 8లోని ఉప-ఖండము (ఎ) నిబంధిస్తున్నది. అయితే, 2017, ఏప్రిల్ 7వ తేదీగల, 2016లోని రిట్‌పిటీషన్ నెం.43260 ద్వారా అలహాబాదు ఉన్నత న్యాయస్థానము సదరు ఖండాలను కొట్టివేసింది మరియు సదరు తీర్పును సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. రిజర్వేషన్ నిమిత్తం, కేడర్లను ఏకం చేయరాదనే వైఖరికి సర్వోన్నత న్యాయస్థానం కట్టుబడి ఉంది. ఇంకనూ, బోధనా పదవులలో ఫ్యాకల్టీల రిజర్వేషన్‌ను మూడు శ్రేణులుగా వర్గీకరించాలని సదరు జిఓలో పేర్కొన్న విధముగా ఆదేశించే 16-12-1982 తేదీగల విద్యాశాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం.995లోని పాయింట్ నెం.(2)ను 2017లోని రిట్‌పిటీషన్ నెం.23770 మరియు ఇతర బ్యాచ్ కేసులలో గౌరవ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం నిలిపివేసినది.

ఫలితంగా 30-06-2017 తేదీగల జి.ఓ.ఎం.ఎస్.నెంబర్లు 28 నుండి 42ను పురస్కరించుకొని 2017-18 సంవత్సరములో 14 రాష్ట్ర విశ్వవిద్యాలయములు రిక్రూట్‌మెంట్‌కు జారీచేసిన నోటిఫికేషన్ల తదనంతర ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది. రాష్ట్రంలో రిక్రూట్‌మెంట్ ప్రక్రియ ఇప్పటికీ పూర్తికాలేదు, తద్వారా బోధనా ప్రక్రియ మరియు విద్యా ప్రమాణాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నది.

రాష్ట్ర విశ్వవిద్యాలయములలో ప్రస్తుతం అధిక సంఖ్యలో ఖాళీగా ఉన్న పోస్టులను సత్వరమే భర్తీ చేయడానికి మరియు అనుసూచిత కులములు, అనుసూచిత జనజాతులు మరియు సామాజికముగా మరియు విద్యాపరముగా వెనుకబడిన తరగతుల వారి హితములను పరిరక్షించుటకు కేంద్ర విద్యా సంస్థల (అధ్యాపకుల శ్రేణిలో రిజర్వేషన్) చట్టము, 2019 (2019లోని 10వ కేంద్ర చట్టము)ను పోలినటువంటి ఒక శాసనాన్ని చేయడం అవసరమై ఉన్నది.

అధ్యాపకుల శ్రేణిలో ప్రత్యక్షంగా భర్తీచేయు పోస్టల రిజర్వేషన్ ప్రయోజనము నిమిత్తం విశ్వవిద్యాలయం, కళాశాల విద్యా కమీషనరేట్ మరియు ఉన్నత విద్యను బోధిస్తున్న కళాశాలలను నిర్వహిస్తున్న ఏదేని ఇతర శాఖాధిపతి (హెచ్ఒడి)ని ఒక యూనిట్‌గా పరిగణించాలని బిల్లు యొక్క లక్ష్యముగా ఉన్నది మరియు ప్రత్యక్షంగా భర్తీచేయు అన్ని కేటగిరీల పోస్టులకు అంటే అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ మరియు ప్రొఫెసర్లకు రిజర్వేషన్ వర్తించును.

ఈ బిల్లు పై లక్ష్యాలను అమలు చేయుటకు ఉద్దేశిస్తున్నది.

డా. ఆదిమూలపు సురేష్,<br>
విద్యాశాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా సంస్థల (అధ్యాపకుల శ్రేణిలో రిజర్వేషన్) బిల్లు, 2021లోని ఖండములు 1(2), 3 మరియు 6 వాటిలో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచనలు జారీచేయుటకు మరియు నియమములు చేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నవి. ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినవే, వాటిని రాష్ట్ర శాసనమండలి సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

డా. ఆదిమూలపు సురేష్,
విద్యాశాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా సంస్థల (అధ్యాపకుల శ్రేణిలో రిజర్వేషన్) బిల్లు, 2021ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

డా. ఆదిమూలపు సురేష్
విద్యాశాఖ మంత్రి

పి. బాలకృష్ణమాచార్యులు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.